

# అక్కా.. బాగున్నావా ?

- అజయ్ అన్న ఆప్యాయ పలకరింపు..
- తిలకం దిద్ది.. హారతి పట్టి స్వాగతం పలికిన మహిళలు
- మళ్లీ కేసీఆర్‌ను గెలిపిస్తే సన్నబియ్యం, తక్కువ ధరకే గ్యాస్
- కారు గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించండి
- 57వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారంలో పువ్వాడ



హోటల్‌లో పూరీలు వేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 13 : ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరంలోని 57వ డివిజన్‌లో ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఓటు అభ్యర్థించారు. అక్కా బాగున్నావా..? అంటూ మహిళలను, చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ, వృద్ధులను కలిసి పెన్షన్ వస్తుందా అవ్వ, ఆరోగ్యం బాగుందా అంటూ క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డివిజన్‌లోని పలువురు మహిళలు హారతులతో పువ్వాడకు స్వాగతం పలుకుతూ, ఆశీర్వాదాలు అందజేశారు. డివిజన్ లోని టిఫిన్ సెంటర్‌లో నిర్వాహకురాలితో మాట్లాడుతూ.. వ్యాపారం ఎలా సాగుతుందో అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో చాలా అనందంగా ఉన్నామని, ప్రభుత్వ పథకాలు సకాలంలో అందుతున్నాయని ఆమె వివరించారు. ఆమెతో కలిసి ఇడ్లీ, పూరీలు వేసి సహకరించి మళ్లీ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రానున్నది మన బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అంటూ దీమా వ్యక్తం చేశారు. మళ్లీ ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ గెలిచిన వెంటనే గ్యాస్ ధర కేవలం రూ.400కే ఇవ్వడానికి కేసీఆర్ ప్రకటించారని, ప్రతి రేషన్ కార్డు దారుడికి సన్న బియ్యం, ప్రతి పౌరుడికి కేసీఆర్ బీమా సౌకర్యం కల్పిస్తారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పడగాల నాగరాజు, డివిజన్ అధ్యక్షుడు పరశురాం తదితరులు పాల్గొన్నారు.



పువ్వాడకు తిలకం దిద్ది స్వాగతం పలికిన మహిళలు

# తుమ్మలది ఎప్పుడూ అధర్మ పోరాటమే..

- గోబెల్స్ ప్రచారం మానుకోవాలి
- ఓటమి భయంతో వణికిపోతున్నరు..
- నా నామినేషన్‌పై ఆరోపణలు అవాస్తవం
- మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 13 : నామినేషన్ విషయంలో తుమ్మల నాగేశ్వరరావు నాపై చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని, ఆయనది ఎప్పుడూ అధర్మ పోరాటమేనని ఖమ్మం ఎమ్మెల్యే నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సోమవారం ఖమ్మంలోని తెలంగాణ భవన్(బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయం)లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తను నామినేషన్ వేసినరోజే వివరాలన్నీ సక్రమంగా ఉన్నట్లు అధికారులు ఎకనాలెడ్జ్‌మెంట్ కార్డు కూడా ఇచ్చారని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఫార్మెట్‌లో తను అఫిడవిట్ ఇవ్వలేదని తుమ్మల ఆరోపణ సుద్ద తప్పు అన్నారు. డిపెండెంట్స్ అంటే నా మీద ఆధారపడే పిల్లలని, ప్రస్తుతం నామీద ఆధారపడే పిల్లలు ఇప్పుడు ఎవరూలేరన్నారు. తన నామినేషన్ రిజెక్ట్ చేస్తే రిటర్నింగ్ అఫీసర్ మంచోడా ? లేకపోతే చెడ్డోడా ? అని తుమ్మలను ప్రశ్నించారు. అక్కడ రిటర్నింగ్ అధికారి ఒక్కరే లేరని, ఢిల్లీ నుంచి వచ్చిన అధికారులు కూడా ఉన్నారని, అధికారులపై కూడా ఆరోపణలు చేయడం ఆయన దిగుజారుడుతనానికి నిదర్శనమన్నారు. అసత్య ఆరోపణలు, గోబెల్స్ ప్రచారాన్ని మానుకోవాలని తుమ్మలను హెచ్చరించారు. 2014లో ఓడిపోయిన తర్వాత తుమ్మల నా ఎన్నిక చెల్లదంటూ హైకోర్టుకు వెళ్లి ఓడిపోయిండని, ఆయనది మొదటినుంచీ అధర్మ పోరాటమేనని పేర్కొన్నారు. ఓటమి కళ్ల ముందు కనపడేసరికి భయంతో వణికిపోతున్నారని అన్నారు. ఎన్నికల్లో ధైర్యంగా ఎదుర్కోలేకనే పిరికిపందగా వెన్నుపోటు పొడవాలని చూస్తున్నారని విమర్శించారు. పాలేరులో పోటీ చేసినప్పుడు కూడా నాటి ఆయన ప్రత్యర్థి ఉపేందర్‌రెడ్డిపై తుమ్మల అధర్మపోరాటం చేసిండని గుర్తుచేశారు. ఆయన వికృత చేష్టలు, అసత్య ఆరోపణలు చూసి ప్రజలు ఈసడించుకుంటున్నారని తెలిపారు. 2014లో కోర్టుకుపోయి ఎలా విఫలమయ్యావో గుర్తుచేసుకోవాలని హితువు పలికారు. దమ్ముంటే ప్రజాకోర్టులో తేల్చుకుందామని సవాల్ విసిరారు. 40ఏళ్లుగా ఖమ్మంజిల్లాకు పట్టిన తుమ్మల రుగ్మతలు ప్రజలకు తెలుసునని, సొంత పార్టీ వాళ్లనే మోసం చేసే నైజం అతనిదని అన్నారు. స్థానికేతరులను తరిమికొట్టే విధంగా తీర్పు ఇవ్వాలని ఖమ్మం నియోజకవర్గ ప్రజలను వేడుకున్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్ ఆర్జేసీ కృష్ణ, మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఏఎంసీ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత, పార్టీ నాయకులు పగడాల నాగరాజు, శీలంశెట్టి వీరభద్రం, అమరగాని వెంకన్న, ఖమర్, నాగచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో 30కుటుంబాలు చేరిక

### గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మదన్‌లాల్



కండువా కప్పి బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న మదన్‌లాల్

వైరాటౌన్, నవంబర్ 13 : మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డులో బత్తుల చిన్ని, ఓర్సు పుల్లమ్మ, గడదాసు స్వాతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు సోమవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి మదన్‌లాల్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మదన్‌లాల్ మాట్లాడుతూ.. రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. పింఛన్‌లు అధికంగా అందిస్తున్న మనదే అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆరే కావాలని రాష్ట్ర ప్రజలు కోరుతున్నారని అన్నారు. మంచి మనసుతో మమ్మల్ని ఆశీర్వదించి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని మదన్‌లాల్ కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మాదినేని రాంనారాయణ, రామాలయం చైర్మన్ మిట్టపల్లి సత్యంబాబు, మేదరమెట్ల శ్రీనివాసరావు, ఏదునూరి శ్రీనివాసరావు, మాదినేని ప్రసాద్, బానోత్ సక్కుబాయి, బీబాసాహెబ్, దొంతెబోయిన వెంకటేశ్వర్లు, దొంతెబోయిన గోపి, ఆదూరి ప్రేమ్, వల్లెపు రాము, వేముల రవి, బత్తుల లింగారావు, దేవళ్ల శ్రీను, సైదులు, మూల దుర్గాప్రసాద్, బత్తుల వెంకటేశ్, వజినేపల్లి చక్రవర్తి, గుగులోతు శివ, మాచర్ల శంకర్, గుజ్జర్లపూడి దేవరాజు, దాసరి శ్రీనివాసరావు, మంచికంటి అప్పారావు, మాదినేని లక్ష్మణ్, యండ్రాతి గోపాలరావు, వల్లెపు రాము, వాంకుడోతు వీరన్న, మడుపల్లి క్రిష్ణ, నల్లగొండ నాని, ముదిగొండ పుల్లయ్య పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్ గెలుపు.. అభివృద్ధికి మలుపు

### రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి



సత్తుపల్లి రూరల్ : గంగారంలో మాట్లాడుతున్న రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి

సత్తుపల్లిరూరల్, నవంబర్ 13: బీఆర్‌ఎస్ గెలుపు అభివృద్ధికి మలుపు అని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. సోమవారం ఆయన మండల పరిధిలోని గంగారం, రామానుగరం పంచాయతీల్లో విస్తృతంగా పర్యటించారు. అనంతరం గంగారం వాసు గార్డెన్స్‌లో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 23 ఏళ్ల క్రితం తాను గంగారంలో ఇంజినీరింగ్ కళాశాలను స్థాపించానని, కళాశాలలో ఎంతో మంది చదువుకుని ప్రయోజకులయ్యారన్నారు. తాండ్ల సొల్యూషన్స్ అధినేత ఉదయ్‌కుమార్‌రెడ్డి కూడా గ్రామాభివృద్ధి కోసం కృషి చేశారన్నారు. సీఎం కేసీఆర్ విజన్‌తోనే ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందతున్నాయని కొనియాడారు. ఎమ్మెల్యే సండ్ర చొరవతోనే సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి చెందిందన్నారు. ప్రజలు వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి సండ్రను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ మందపాటి శ్రీనివాసరెడ్డి, నాయకులు మాదిరాజు వాసుదేవరావు, రాచమళ్ల కృష్ణమూర్తి, మందపాటి వెంకటరెడ్డి, యాగంటి శ్రీనివాసరావు, దాసరి మాధవరెడ్డి, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.